ఎన్నికల హామీలు నెరవేర్చాలి



ఇబ్రహీంపట్నం: ఫకీర్‌కొండాపూర్‌లో లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల డిమాండ్ చేశారు. మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, యామాపూర్, ఫకీర్‌కొండాపూర్, వేముల కుర్తి, భర్తీపూర్, మూలరాంపూర్, ఎర్దండి, కేశవాపూర్, కోజన్‌కొత్తూర్, ఇబ్రహీంపట్నం, డబ్బ, కోమటికొండాపూర్, వర్షకొండ, ఎర్రాపూర్ గ్రామాల్లో 62 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఆయన కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల రుణమాఫీ, పెట్టుబడి సాయం, రూ.4వేల పింఛన్, కల్యాణలక్ష్మి ప్రోత్సాహకంతో పాటు తులం బంగారం, తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, నాయకులు జాజాల జగన్‌రావు, నేమూరి సత్యనారాయణ, కంఠం రమేశ్, గుంటి దేవయ్య, పోశెట్టి, సంగం సాగర్, తుక్కారాం, అల్లూరి రఘుపతిరెడ్డి, శేఖర్, చిన్నరాజన్న, రాజేందర్, వెంకట్, పుప్పాల నర్సయ్య, తోకల శేఖర్, రెబ్బటి సాగర్, తెల్ల శ్రీను, నోముల గంగారెడ్డి, పుప్పాల శ్రీనివాస్, భరత్, గంగారెడ్డి, నర్సాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, సెప్టెంబర్ 20: ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. పట్టణంలో శుక్రవారం ఆయన 38 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు. సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేశ్, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, అన్వర్, సనావొద్దీన్, అంజయ్య, గోపాల్, గంగాధర్, రహీంపాషా, నత్తి రాజ్‌కుమార్, రాజేశం, నగేశ్, ఆనంద్, తదితరులున్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 20: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ పేర్కొన్నారు. పోషణ మాసం సందర్భంగా పట్టణంలోని పురానిపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పోషకాహారంపై ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయుడు రాజయ్య, అంగన్‌వాడీ టీచర్లు దయామతి, యతీశ్వరి, నీలవేణి, రజినీ, భాగ్యలక్ష్మి, శివప్రియ, ఏఎన్ఎం శిరీష పాల్గొన్నారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 20: పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, నజీమా, సుమలత, వనజ, గంగలక్ష్మి, మంగ, రజిత, రాధ పాల్గొన్నారు.

కొడిమ్యాల, సెప్టెంబర్ 20: పూడూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. సీడీపీవో వీరలక్ష్మి, వైద్యురాలు పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, సూపర్‌వైజర్లు సుధారాణి, ఉమ, శారద, జానకి, జ్యోతి పాల్గొన్నారు.

రాయికల్, సెప్టెంబర్ 20: ఇటిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి విద్యార్థులతో పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, మిల్లెట్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, రజిత, అంగన్‌వాడీ టీచర్లు సువర్ణ, బుజ్జమ్మ, సుజాత, అనురాధ, ఆశ కార్యకర్తలు రమాదేవి, సుమలత, అనురాధ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 20: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ సూచించారు. పట్టణంలోని సినారె కళా భవన్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అలువాల భారతి, కాసుల హేమలత, కౌన్సిలర్ ఆడెపు కమల, అంగన్ వాడి టీచర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 20: పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్ సూచించారు. జగిత్యాలలోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీవో మమత, వైద్యాధికారులు స్వాతి, సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ మధుకుమార్, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ పాల్గొన్నారు.

కథలాపూర్, సెప్టెంబర్ 20: తాండ్రియాల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు శుక్రవారం రక్తహీనత లక్షణాలు, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వనిత, రమ, వరలక్ష్మి, స్వరూపారాణి, ఆశ కార్యకర్తలు వనిత, రాజ్యలక్ష్మి, లత పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 20: పైడిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరిత, రజిత, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, మంజుల, విజయ భారతి, గంగజల, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

కథలాపూర్: పీహెచ్‌సీ ఆవరణలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

కథలాపూర్, సెప్టెంబర్ 20: దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు తహసీల్, మండల పరిషత్ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. తహసీల్ కార్యాలయానికి సమస్యలపై వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కథలాపూర్ పీహెచ్‌సీ ఎదుట నిల్వ ఉన్న మురుగు నీటిని చూసి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరణ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, వైద్యాధికారి సింధూజ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

జగిత్యాల, సెప్టెంబర్ 20: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం బీపీ, షుగర్, సీజనల్ వ్యాధులతో పాటు ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాల పెంపు, తదితర అంశాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో 30 ఏళ్లుపైబడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేయాలని, ప్రతి గురువారం పీహెచ్‌సీల్లో ఓపీ సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొద్దీన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి కోసమే 'మహిళా శక్తి'

మహిళల ఆర్థికాభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం 'మహిళా శక్తి' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని కలెక్టర్ బీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు కేంద్రాలు, మైక్రో ఎంటర్ ప్రైజెస్‌ల ఏర్పాటు, పాడి, పెరటి కోళ్ల యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, మీ సేవ సెంటర్లు, కస్టమ్ హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, డీఆర్డీవో రఘువరన్, లీడ్ బ్యాంక్ మేనేజర్, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

కోరుట్ల, సెప్టెంబర్ 20: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆర్డీవో నక్క శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం నాలుగు జిల్లాల శిశు మందిరాల విభాగ స్థాయి గణిత విజ్ఞాన మేళా ముగింపు కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్డీవోను నిర్వాహకులు సత్కరించారు. కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, డాక్టర్ వేముల రవికిరణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు, మండల విద్యాధికారి గంగుల నరేశం, పాఠశాల కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేశ్, కమిటీ సభ్యులు అందె శివప్రసాద్, ఎలిమిల్ల మనోజ్‌కుమార్, కొండబత్తిని అమర్‌నాథ్, కొత్త సందీప్, సమితి కార్యదర్శి చెట్‌పల్లి శంకర్, సభ్యులు వడ్లకొండ రాజ గంగాధర్, ముదిగొండ రాజేశం, పిస్క రమేశ్, బీమనాతి రాజగంగారం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మేడిపల్లి, సెప్టెంబర్ 20: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యురాలు మిట్టపల్లి రమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

కోరుట్ల, సెప్టెంబర్ 20: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఐసీటీసీ ఏరియా దవాఖాన కౌన్సిలర్ మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముత్యంరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

వెల్గటూర్, సెప్టెంబర్ 20: పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్ సూచించారు. మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆండాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్నాయి

- సీపీఐ కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

కోరుట్ల, సెప్టెంబర్ 20: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాద శక్తులు వక్రీకరిస్తున్నాయని సీపీఐ కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్‌లో సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం-పూర్వాపరాలపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరిచి, వాస్తవాలను ప్రజలకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ కార్యదర్శి వెన్న సురేశ్, జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు రాజేందర్, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు పేట భాస్కర్, సీపీఎం జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్, ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ భూమేశ్వర్, పట్టణ కార్యదర్శి రాధ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 20: జగిత్యాల రూరల్ మండలం అనంతారం, గుట్రాజ్‌పల్లి, హబ్సీపూర్, సోమన్‌పెల్లి, సంగంపల్లి, పొరండ్ల, బాలపెల్లి, కన్నాపూర్, కండ్లపల్లి గ్రామాలకు శనివారం మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, రాజేశునిగుట్ట, అంతర్గాం సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేపడుతున్నందున లింగంపేట, అంతర్గాం, ఒడ్డెరకాలనీ, అంబారిపేట, హస్నాబాద్ గ్రామాలకు మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నిలిపివేస్తున్నట్లు డీఈ రాజారెడ్డి తెలిపారు.

మల్యాల, సెప్టెంబర్ 20: మల్యాల మండలం పోతారాం, రాజారాం, రాంపూర్, ఓగులాపూర్, తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు

మల్లాపూర్, సెప్టెంబర్ 20: మండలంలోని రాఘవపేట, ముత్యంపేట గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. సుమారు 119 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు వైద్యులు తెలిపారు. 29 మంది జ్వరపీడితుల రక్తనమూనాలను సేకరించి, పరీక్షలకు పంపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రాంమోహన్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

మారుతీనగర్, సెప్టెంబర్ 20: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, ఆ దిశగా కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కళాశాలలో వసతులతో పాటు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మల్లాపూర్, సెప్టెంబర్ 20: మండలంలోని వాల్గొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత మెట్‌పల్లి కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యతపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కౌన్సిలర్లు నిగ రాజేశ్, మ్యాదరి రాకేశ్, నాయకులు ఎండీ జమాల్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షురాలిగా లక్ష్మి

ధర్మపురి, సెప్టెంబర్ 20: నక్కలపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొమిరినేని లక్ష్మి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ అసోసియేట్ అధ్యక్షురాలిగా నియామకమయ్యారు. ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార కార్యదర్శిగా నియామకమయ్యారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

కోరుట్ల/కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 20: కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజినీరు గోనెల మహేశ్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, సెప్టెంబరు 20: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, వ్యర్థ పదార్థాలను వలంటీర్లు తొలగించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి వలంటీరు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాయి మధుకర్, సురేందర్, శ్రీనివాస్, గోవర్ధన్, రాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 20: పట్టణంలోని కూప్‌సింగ్ కుంట పార్కులో మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో అధికారులు, వలంటీర్లు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో డీఈ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎస్ఈ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఈఈ మారు విష్ణు, జవాన్ ముజీబ్, నిజాం, అశోక్, నరేశ్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, సెప్టెంబర్ 20: రేచపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి తండ్రి రాజమల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్ రావు, నాయకులు పరామర్శించారు. ఇక్కడ కౌన్సిలర్ అనిల్, మాజీ ఎంపీటీసీ చిట్నేని రవీందర్ రావు, నాయకుడు శీలం ప్రవీణ్ గౌడ్, తదితరులున్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

మల్లాపూర్, సెప్టెంబర్ 20: ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ కోరారు. మండలంలోని రేగుంట, సాతారం గ్రామాల్లో గురువారం ఆయన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి మొలుగూరి నరేశ్, మండలాధ్యక్షుడు రాజేందర్, నాయకులు పబ్బ అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గేదెను ఢీకొట్టిన బైక్

- ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 20: రోడ్డుపై వెళ్తున్న గేదెను బైక్‌తో ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లి గ్రామానికి చెందిన మారంపెల్లి పోచయ్య(55), మారంపెల్లి సాగర్ ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై గురువారం ధర్మపురి మండలం తీగల ధర్మారంలో బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో కల్లెడ శివారులోకి రాగానే ప్రమాదవశాత్తూ గేదెను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోచయ్య అక్కడికక్కడే మృతి చెందగా, సాగర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సాగర్‌ను దవాఖానకు తరలించారు. పోచయ్య కూతురు లాస్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు.

పెరటి కోడి పిల్లల యూనిట్‌ను సందర్శించిన డీఆర్డీవో

కథలాపూర్, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన పెరటి కోడి పిల్లల మదర్ యూనిట్‌ను డీఆర్డీవో రఘువరణ్ శుక్రవారం సందర్శించారు. లబ్ధిదారులను యూనిట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు రుణం రూ. 3 లక్షలతో యూనిట్ నెలకొల్పినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా, యూనిట్లను కంటికి రెప్పలా కాపాడుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్, ఏపీఎం నరహరి, సీసీ రాజేందర్, కథలాపూర్ మహేశ్ తదితరులున్నారు.

నేత్ర వైద్య శిబిరం

కోరుట్ల, సెప్టెంబర్ 20: పట్టణంలోని పద్మశాలీ సంఘ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 100 మందికి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కార్యదర్శి పొలాస గీతారాణి, కోశాధికారి మంచాల రోజారమణి, సభ్యులు ఆడెపు కమల, పోతని ప్రవీణ్, మధు, జగన్, హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ఇవ్వాలి

మారుతీనగర్, సెప్టెంబర్ 20: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు, వృద్ధులకు పింఛన్ మంజూరు చేయాలని ఏఐఎఫ్‌టీయూ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు మోర్తాటి సంతోషి, సంధ్య, దొంతుల సుచిత, సంధ్యారాణి, జ్యోతి, వృద్ధులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సత్కారం

కథలాపూర్, సెప్టెంబర్ 20: కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి బదిలీపై కోరుట్ల కళాశాలకు వెళ్లిన ప్రిన్సిపాల్ గౌసూర్ రహమాన్‌కు శుక్రవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 20: జిల్లా స్థాయి ఆటల పోటీలకు పొలాస జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 18 మంది విద్యార్థులు ఎంకైనట్లు పీఈటీ అజయ్‌బాబు తెలిపారు. విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజమౌళ